మంత్రి పార్థసారథి క్షమాపణలు

అమరావతి, డిసెంబర్ 17 : టీడీపీలో మాజీ మంత్రి జోగి రమేష్ వ్యవహారం రచ్చరేపింది. పార్టీ కార్యక్రమంలో జోగి రమేష్ పాల్గొనడంపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రి పార్థసారథి క్లారిటీ ఇచ్చారు. నారా లోకేష్‌ని ఇవాళ పార్థసారథి కలిసి క్లారిటీ ఇచ్చారు. నూజివీడు ఘటన వివరాలను మంత్రి పార్థసారథి వెల్లడించారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ఇచ్చిన గౌరవాన్ని తాను ఎప్పుడు మర్చిపోనని మంత్రి పార్థసారథి అన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఎపిసోడ్‌లో మరోసారి తాను పార్టీ హై కమాండ్, కార్యకర్తలకు క్షమాపణ చెబుతున్నానని అన్నారు. గౌడ సామాజికవర్గం వాళ్లు ప్రోగ్రామ్ డిజైన్ చేశారని గుర్తుచేశారు. జోగి రమేష్‌ను సడన్‌గా చూసి తాను షాక్‌కు గురిఅయ్యానని తెలిపారు. జోగి రమేష్‌కు చిల్లర చేష్టలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. తాను టీడీపీ సిద్ధాంతాలను బలంగా నమ్ముతానని అన్నారు. వైసీపీ తానులో నుంచి చించుకొని బయటకు వచ్చానని చెప్పారు. టీడీపీ కార్యకర్తలు తనను ఆదరించారని అన్నారు. నూజివీడులో తనను టీడీపీ కార్యకర్తలు భుజం మీద వేసుకుని గెలిపించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని అన్నారు. తనను ఎవరెవరు కలుస్తున్నారనేది కూడా తనకు తెలియజేయాలని ఇంటెలిజెన్స్ అధికారులను కోరానని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. నూజివీడు కార్యక్రమంపై వివాదం చెలరేగడంతో మంత్రి పార్థసారథి సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అధిష్ఠానానికి, కార్యకర్తలకు క్షమాపణ చెప్పారు. 'గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ పార్టీలకతీతంగా జరిగింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన గౌడ సామాజిక వర్గీయులందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జోగి రమేశ్ రాపడం యాదృచ్ఛికంగా జరిగింది. కూటమి నేతలెవరూ ఆయన్ను ఆహ్వానించ లేదు. బలహీన వర్గాలకు చెందిన నన్ను మంత్రిని చేసిన ఘనత చంద్రబాబుది. ఆయన, లోకేశ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాను. పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతిని ఉంటే వారికి క్షమాపణ చెబుతున్నాను. మన్నించాలని ముఖ్యమంత్రికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా. కాగా.. ఏలూరు జిల్లా నూజివీడులో దివంగత నేత గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం పాలక టీడీపీలో అంతర్గతంగా కలకలం సృష్టించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ కీలక నేతల మధ్య వైసీపీకి చెందిన మాజీ మంత్రి, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన జోగి రమేశ్ ప్రత్యక్షమై వారితో రాసుకుని పూసుకుని తిరగడం పార్టీ శ్రేణులను విస్మయపరిచింది. టీడీపీ కార్యకర్తలు, మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు గుప్పించడంతో ఈ పరిణామాన్ని టీడీపీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యాలయ బాధ్యులను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ఆదేశించారు. అయితే జోగిని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ ఆహ్వానించారని.. ఆయన్ను వివరణ అడగకపోవడంపై పార్టీ శ్రేణుల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నూజివీడు గౌడసంఘం నేతలు ఆదివారం ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. లచ్చన్న మనుమరాలు గౌతు

శిరీషతోపాటు నూజివీడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులతో పాటు జోగి రమేశ్, గన్నవరం ఎంపీపీ, వైసీపీ నేత అనగాని రవి కూడా వచ్చారు. టీడీపీ నేతలతో కలిసి జోగి వాహనంపై నిలబడి ఊరేగింపులో పాల్గొనడమే గాక వేదికపై కూడా వారి సరసన కూర్చున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి ఘటనలో ఆయనే ప్రధాన నిందితుడు. ఇక అనగాని రవి గన్నవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంపై దాడి చేసి దహనం చేసిన కేసులో కీలక పాత్రధారి. ఇలాంటి వ్యక్తులను తమతోపాటు వేదికపై కూర్చోబెట్టుకోవడం ద్వారా టీడీపీ శ్రేణులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారంటూ పార్టీ కార్యకర్తలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో సోమవారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దీంతో పార్టీ వర్గాలతో పాటు నిఘా వర్గాల నుంచీ సమాచారం సేకరించిన లోకేశ్.. కేంద్ర కార్యాలయ బాధ్యులతో మాట్లాడి ఏం జరిగిందో తెలుసుకున్నారు. టీడీపీ నేతలు జోగిని తమ మధ్య కూర్చోబెట్టుకుని కార్యక్రమం నడిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్థసారథి, శిరీష నుంచి వివరణ కోరాలని వారిని ఆదేశించారు. అయితే కొనకళ్లను మాత్రం వివరణ అడగలేదు. దీనిపై పార్టీ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. అసలు కొనకళ్ల సూచనతోనే నిర్వాహకులు జోగి రమేశ్‌ను పిలిచారని తాము విన్నామని, ఆయన్ను వివరణ కోరకపోవడం ఆశ్చర్యంగా ఉందని టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

నూజివీడు ఘటన అందరినీ బాధించింది

- ఆ ఘటన చంద్రబాబు గుండెల మీద తన్నేలా ఉంది
- పోరాటాలు చేయాలా... వద్దా? :బుద్దా వెంకన్న

విజయవాడ, డిసెంబర్ 17 : ఏలూరు జిల్లా నూజివీడులో దివంగత నేత గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొనడంపై టీడీపీ నేత బుద్దా వెంకన్న స్పందించారు. జోగి రమేష్‌తో టీడీపీ నేతలు వేదిక పంచుకోవడాన్ని బుద్దా తీవ్రంగా తప్పుబట్టారు. అలాంటి వ్యక్తులతో టీడీపీ నేతలు అంటకాగితే తామెలా పోరాటం చేయాలని ప్రశ్నించారు. అసలు పార్టీలో ఉండాలా వద్దా అనే ఆలోచన వస్తోంది అంటూ బుద్దా సంచలన వ్యాఖ్యలు చేశారు. నాడు చంద్రబాబు ఇంటి పై దాడికి వెళ్లిన జోగి రమేష్.. తాము అడ్డుకున్న సమయంలో జరిగిన వివాదం" వంటి అంశాలతో ఫోటోలను బుద్దా ప్రదర్శించారు. ఆపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నూజివీడులో జోగి రమేష్ పాల్గొన్న ఘటన అందరికీ బాధ కలిగించిందన్నారు. చంద్రబాబు ఇంటిపైకి వెళ్లిన వ్యక్తి జోగి రమేష్ అని.. నీచంగా దూషణలు చేసి... చంద్రబాబుకు బాధ కలిగించిన వ్యక్తి జోగి రమేష్ అంటూ మండిపడ్డారు. అటువంటి నాయకుడితో టీడీపీ మంత్రి, నేతలు కలిసి ర్యాలీ చేయడం బాధ కలిగించిందన్నారు. జోగి రమేష్‌తో వేదిక పంచుకున్న ఘటనతో చంద్రబాబు గుండెలు మీద తన్నిన విధంగా ఉందన్నారు. "మా నాయకులను నేను ఏమీ అనలేను.. కానీ అలా జరగకుండా చూసుకోవాల్సింది. జోగి రమేష్‌ను మేము అడ్డుకుని ఉండకపోతే ఆరోజు చంద్రబాబు ఇంటి గేటును తాకేవాడు. మేము అడ్డుకున్న సమయంలో పోలీసులు మాపై దాడి చేశారు. ఆ గలాటాలో నాకు ఊపిరి అందక కిందపడ్డాను. చనిపోతాను అని అందరూ అనుకున్నారు. ఆ పక్కనే అప్పుడు గద్దె రామ్మోహన్, ఏలూరి సాంబశివరావులు కూడా ఉన్నారు. 23 స్థానాల నుంచి మళ్లీ ఈ విజయం అందుకున్నాం అంటే ఒకే ఒక్క నేత చంద్రబాబు పల్లే సాధ్యం అయ్యింది. మేమంతా ఆయన అడుగు జాడల్లో నడిచి పని చేశాం. చంద్రబాబుపై అభిమానంతో మేము పోరాటాలు చేశాం. నిన్న జోగి రమేష్ ఉదంతం చూసి ఆశ్చర్యపోయాను. చంద్రబాబు, లోకేష్‌లు నాకు పదవులు ఇవ్వకపోయినా ఆ కుటుంబం పట్ల విధేయినిగానే ఉంటాను. నాకు వాళ్లు ఆరాధ్య దైవం... పార్టీ, ప్రజల కోసం పని చేస్తూనే ఉంటాను. చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో సత్యభామ తరహాలో భువనేశ్వరి బయటకి వచ్చారు. ఇంటికే పరిమితం అయిన భువనేశ్వరి, బ్రాహ్మణిలు రాష్ట్రం కోసం ప్రజల్లోకి వచ్చారు. అంటే ఆ కుటుంబం మొత్తం ఎప్పుడూ రాష్ట్రం హితం, ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తూనే ఉంటారు. వారికి ఉడత సాయంగా మా వంతు సహకారం అందిస్తున్నాం" అని చెప్పుకొచ్చారు. "నిన్న నూజివీడులో జరిగిన ఘటన మాత్రం కరెక్ట్ కాదు. ఎలా జరిగినా... అక్కడ ఉన్న మీరు బాధ్యత వహించాల్సి ఉంది. జోగి రమేష్‌ను చూశాక అయినా వేదిక నుంచో, ర్యాలీ నుంచో దూరంగా వచ్చేసి ఉండాల్సింది. గౌతు లచ్చన్న ఒక కుల నాయకుడు కాదు. నేడు వంగవీటి మోహనరంగాకు లక్షల విగ్రహాలు ఉన్నాయి. అన్ని కులాల వారు ఆరాధించారు కాబట్టే రంగా దేవుడు అయ్యాడు. వాళ్ల అబ్బాయి రాధా కూడా కులాలకు అతీతంగా పని చేస్తున్నారు. గౌతు శిరీష అంటే మాకు కూడా ఎంతో అభిమానం ఉంది. కానీ నిన్న జరిగిన ఘటన కారణంగా క్యాడర్ మొత్తం చాలా బాధ పడింది. పార్థసారథి, కొనకళ్ల నారాయణ, శిరీషలు ముగ్గురూ సౌమ్యులే. కేవలం క్షమాపణ చెబితే సరిపోదు.. క్యాడర్‌కు సమాధానం చెప్పాలి" అని కోరారు. 'బియ్యం దొంగ పేర్ని నాని నా పైనే ఫిర్యాదు చేశారు. నాని, వంశీలను చంపేస్తా అని బుద్దా వెంకన్న బెదిరించాడని చెప్పాడు. జోగి రమేష్ నోటికి వచ్చిన విధంగా బూతులు తిట్టాడు. వారితో టీడీపీ నేతలు అంట కాగితే... మేమెలా పోరాటాలు చేయాలి. దీనిపై పార్టీ అధిష్ఠానం కూడా స్పందించి మాకు గైడెన్స్ ఇవ్వాలి. ఒక్కోసారి అసలు పార్టీలో ఉండాలా వద్దా అనే భావన కలుగుతుంది. చంద్రబాబును తిడితేనే నేను వాళ్లకు కౌంటర్ ఇచ్చా. కేశినేని నానితో నాకు గొడవ కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా ట్వీట్ పెట్టినందుకే. విజయ సాయి రెడ్డి మొన్న చంద్రబాబును తూలనాడితే మా నేతలు స్పందించలేదు. కొందరు తమలపాకుతో కొట్టినట్లు మాట్లాడి చేతులు దులుపుకున్నారు. చంద్రబాబు కుటుంబంలో ఉన్న నలుగురు నాలుగు దిక్కులుగా మారి ప్రజల కోసం పని చేస్తున్నారు.

Niwas Housing Finance Private Limited
(Formaly known as Indostar Home Finance Private Limited)
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel : +91 22 65202222
Email: connect@niwashfc.com; Website: www.niwashfc.com
NIWAS HOUSING FINANCE

నోటీస్

2021లోని మాస్టర్ డైరెక్షన్-నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ-హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్ బ్యాంక్) డైరెక్షన్ యొక్క పారాగ్రాఫ్ 93 ప్రకారం, మా కంపెనీకి సంబంధించిన తాడేపల్లిగూడెంలో గల బ్రాంచ్ ఆఫీస్ (ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నంబర్: 3-1-50/22, కెనన్ రోడ్, తాడేపల్లిగూడెం, లోకమిత్ర లాడ్జ్ సమీపం, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ - 534101), 2025 మార్చి 22ప తేదీకి వ్యాపార సమయాల ముగింపుతో మూసివేయబడుతుందని తెలియజేయబడింది. ఆ బ్రాంచ్ కార్యకలాపాలు సమీప బ్రాంచ్ ఆఫీస్‌కు (కేవీఆర్ కాంప్లెక్స్, డోర్ నంబర్: 4-18-3, రెవెన్యూ వార్డ్ నంబర్ 12, 1వ అంతస్తు, చిన్న అంజనేయ దేవాలయం సమీపం, అదావారి వీధి, శేషమహల్ రోడ్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534101) కి మార్చబడుతున్నాయి.కావలసిన సహాయం పొందడానికి పై పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్‌ను సంప్రదించగలరు లేదా connect@niwashfc.comకు ఈమెయిల్ పంపగలరు.
ఈ నోటీసును కంపెనీ వెబ్‌సైట్ (www.niwashfc.com)లో చూడవచ్చు.

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
(మునుపటి పేరు: ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
Sd/-
నిధి సదాని
కంపెనీ సెక్రటరీ

తేదీ: 18-12-2024

ఒంగోలు పోలీసులకు మంత్రి ప్రశంస

దేవాలయాల్లో చోరీకి పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకోవడం అభినందనీయం

అమరావతి, డిసెంబర్ 17 : ఒంగోలు పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసించారు. శభాష్... అంటూ ఒంగోలు పోలీసులను అభినందించా రు. రాష్ట్రంలోని 100 దేవాలయాల్లో చోరీకి పాల్పడి 300 కేజీల వెండి ఆభరణాలను చోరీ చేసి విక్రయించి వచ్చిన రూ. 15.5లక్షల సొమ్ముతో జల్సాలు చేస్తున్న దొంగల ముఠాను పట్టుకోవడం అభినందనీయమన్నారు. దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న

దొంగల ముఠా గుట్టును ఒంగోలు పోలీసులు రట్టుచేశారు. ఒంగోలు ఎస్పీ ఏఆర్ దామోదర్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ దొంగలను పట్టుకున్నారు. గూగుల్ మ్యాప్ ద్వారా దేవాలయాలను గుర్తించి చోరీ చేసిన ముఠా సభ్యులు.. ఆ తరువాత దేవాలయాల్లోని సీసీ కెమెరాల డీవీఆర్‌ను పట్టుకెళ్లి దొరక్కుండా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా... దేవాలయాల్లో దొంగతనం చేసిన సొత్తును కొనుగోలు చేసి తిరిగి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని గత ఆదివారం (డిసెంబర్ 15) ఒంగోలు పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి రూ. 15.50 లక్షల విలులైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు పట్టుబడిన వ్యక్తి శ్రీకాకుళం జిల్లాకు సీతంపేటకు చెందిన కాకినాడ కృష్ణారావు అలియాస్ రామకృష్ణగా గుర్తించారు. అయితే.. ఈ ఏడాది జనవరిలో శ్రీకాకుళం జిల్లాలో నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని రఘునాయక స్వామి దేవాలయంలో.. బి.నిడమనూరు సాయిబాబా గుడిలోనూ ఒకే ముఠా చోరీ చేసి బంగారు, వెండి ఆభరణాలను అపహరించింది. గూగుల్ మ్యాప్ ద్వారా దేవాలయాలను గుర్తించి మరి.. చోరీకి పాల్పడిన ముఠా సభ్యులు... ఆ తరువాత దేవాలయాల్లోని సీసీ కెమెరాల డీవీఆర్‌ను పట్టుకెళ్లేవారు. ఆపై వీరు దొంగించిన దొంగిలించిన వస్తువులను శ్రీకాకుళంకు చెందిన కృష్ణారావు కొనుగోలు చేశాడు. ఈ దొంగల ముఠాలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన సవర సిపన్య అలియాస్ రవి, సవర బోగేష్, తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన బత్తిన (శ్రీకాంత్ ఉన్నారు. దేవాలయాల్లో దొంగతనాలపై విచారణ చేపట్టిన పోలీసులు.. గతనెల 24న ఈ దొంగల ముఠాను అరెస్ట్ చేసిన కోర్టుకు తరలించగా.. న్యాయాధికారి రిమాండ్ విధించారు. దొంగతనం చేసిన వస్తువులను కృష్ణారావుకు విక్రయించినట్లు ముఠా సభ్యులు పోలీసులకు తెలపడంతో అతడి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ ముఠా వద్ద నుంచి కృష్ణారావు 100 దేవాలయాలకు సంబంధించిన 300 కిలోల వెండి కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో దొంగ సొత్తును చెన్నైలో విక్రయించేందుకు ఆదివారం (డిసెంబర్ 15)న రాత్రి కృష్ణారావు (శ్రీకాకుళం నుంచి హౌరా రైలులో చెన్నై వెళుతుండగా ఒంగోలులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 15 కిలోల వెండి, 4 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ రూ. 15.50 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు, నాగులుప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్, సిబ్బందిని ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

విజయసాయి రెడ్డిపై పోరాడుతున్నందుకు బదిలీ చేయించారు!

- నా భార్యను లోబర్చుకొని రూ.1500 కోట్ల భూములు కొల్లగొట్టారు
- ఆయనకు డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చండి
- మంత్రి నారా లోకేష్ కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ వినతి

అమరావతి, డిసెంబర్ 17 : ఎంపి విజయసాయిరెడ్డి తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని నస్పెన్షన్‌కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. నేను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నాను. ఎంపి విజయసాయి రెడ్డి, అడ్వకేట్ సుభాష్ కలసి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలివరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారు. 2022-23 నడుమ నన్ను ఏమార్చి అమెరికా పంపిన ఎంపి విజయసాయి నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారు. తాను స్థానికంగా లేని సమయంలో బిడ్డకు విజయసాయిరెడ్డే తండ్రి అని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి డీజీపీలను కలిసి విన్నవించాను. ఇప్పటివరకు నాకు న్యాయం జరగలేదు. విజయసాయిరెడ్డికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన కాలంలో రూ.20కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించింది. కుంచనపల్లిలో రూ.4కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ.3కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయి. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, విజయసాయి కుట్రతో కోల్‌కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్‌కు ట్రాన్స్ ఫర్ చేయించాలని మదన్ మోహన్ విన్నవించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

త్వరలో బీజేపీకి కొత్త అధ్యక్షుడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి నాటికి కమలదళానికి నూతన జాతీయ అధ్యక్షుడు వచ్చే అవకాశం ఉందని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. జనవరి మధ్య నాటికి నగం కంటే ఎక్కువ రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తవుతాయని పేర్కొన్నారు. ఆ ప్రక్రియ పూర్తికాగానే నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ చేపడతామని వివరించారు. రాష్ట్రాల్లో దాదాపు 60 శాతం మంది బీజేపీ అధ్యక్షుల పదవీకాలం ముగిసిందని, వచ్చే నెల మధ్య నాటికి వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకునే అవకాశముందని ఓ సీనియర్ నాయకుడు చెప్పారు. 2024 ఫిబ్రవరి చివరి నాటికి బీజేపీ నూతన అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరిస్తారని భావిస్తున్నామని తెలిపారు. కొత్త బీజేపీ అధ్యక్షుడు ఎవరనేది ఇంకా ఖరారుకాలేదని పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలని బీజేపీ రాజ్యాంగం నిర్దేశిస్తుంది. ఈ క్రమంలో సంస్థాగత ఎన్నికలను పూర్తి చేసి కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు అధిష్ఠానం కృషి చేస్తోంది. కేంద్ర మంత్రి జేపీ నడ్డా 2020 ఫిబ్రవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్లే అయినప్పటికీ 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయన పదవీకాలం పొడిగించారు. జేపీ నడ్డా కన్నా ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉండేవారు. ఆయన నేతృత్వంలో బీజేపీ దేశం నలుమూలలా విస్తరించింది. పలు రాష్ట్రాల్లో అధికారాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత బాధ్యతలు స్వీకరించిన జేపీ నడ్డా కూడా పార్టీని విజయపథంలో నడిపించడంలో సఫలం అయ్యారు.

అమరావతిపై తెలంగాణ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

టీడీపీ ఆగ్రహం

అమరావతి, డిసెంబర్ 17): అమరావతిపై తెలంగాణ మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలను టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఖండించారు. అమరావతి 'న భూతో న భవిష్యతి' అన్నట్లు అభివృద్ధి చెందబోతుందనేది సత్యమని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నాందిపలికాయని పేర్కొన్నారు. తెలంగాణా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ వ్యాఖ్యలు హాస్యాస్పదం, ఉద్దేశపూర్వకం అని మండిపడ్డారు. జగన్ మోహన్‌రెడ్డి అనుంగులు చేసే వ్యాఖ్యలనే ఇప్పుడు పొంగులేటి చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి మిత్రత్వం వాసనలు ఇంకా పోలేదా అని ఎద్దేవా చేశారు. గడిచిన ఆరు నెలల్లో ఆంధ్రాకు వచ్చిన పెట్టుబడులు చంద్రబాబు దార్శనికతకు, అమరావతి ప్రగతికి నిదర్శనాలు అని ధూళిపాళ్ల అన్నారు. చంద్రబాబు రాగానే అమరావతికి తరలిపోతున్నాయనేది ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం మాత్రమేనని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అదే విధంగా ఇటీవల వరదల కారణంగా అమరావతి ఇన్నెస్టర్లలో భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌కు పెట్టుబడులు ప్రవాహంలా తరలివస్తున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, హైడ్రా భయం ప్రజల్లో లేదని తెలిపారు. దాని గురించి తప్పుడు ప్రచారం జరిగినా, ఇప్పుడు నిజం తెలిసిందన్నారు. రాష్ట్ర అప్పులపై బీఆర్ఎస్, కేటీఆర్ నిజాలు తెలుసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వ ఖాతాలోకి వస్తాయనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సూచించారు. ఏడులక్షల 20వేలకోట్ల తెలంగాణ రాష్ట్రానికి అప్పులు ఉన్నాయని పొంగులేటి పేర్కొన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అయనతో కూర్చొని మాట్లాడే కోరిక తనకు వ్యక్తిగతంగా ఉందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో అదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ఏడాది కాలంపై ఎలాంటి వ్యతిరేకత లేదని, వైఎస్ఆర్ సమయంలో కూడా ఇలాగే ప్రచారం జరిగిందని పొంగులేటి గుర్తు చేశారు. రెండు మూడేళ్లలో అన్ని సర్దుకున్నాయని, వర్షాలు బాగా పడ్డాయని తెలిపారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందని వివరించారు.

రాష్ట్రంలో అనాథ చిన్నారులు - పింఛన్ సాయం కోసం మరోసారి తనిఖీ

అమరావతి, డిసెంబర్ 17 : రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు లేని చిన్నారులకు పింఛన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు ఈ దిశగా కసరత్తు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ మిషన్ వాత్సల్య పథకానికి ఎంపిక చేసేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ రాష్ట్ర వ్యాప్తంగా గతేడాదే అనాథ చిన్నారుల వివరాలను సేకరించింది. ఆ నివేదిక ప్రకారం తల్లిదండ్రులు ఇద్దరూ లేని పిల్లలు 9,008 మంది ఉన్నట్లు అప్పట్లో అధికారులు గుర్తించారు. అనాథ పిల్లలకు పింఛన్లు ఇవ్వాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. కాబట్టి అనాథ పిల్లల వివరాలను జిల్లా కలెక్టర్ల ద్వారా మరోసారి తనిఖీ చేయించనున్నారు. దీంతో పాటు ఇంకా ఎవరైనా అర్హులుంటే వారి వివరాలు సేకరించనున్నారు. ఇప్పటికే దీనిపై గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) అధికారులు దృష్టి సారించారు. ఈ పథకం అమలు విధివిధానాల రూపకల్పనకు కసరత్తు చేపట్టారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, తల్లి లేదా తండ్రి ఎవరినో ఒకరిని కోల్పోయిన చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారు. వీటితోపాటు ఇందులో 60 శాతం కేంద్రం వాటా కాగా, 40 శాతం రాష్ట్రం భరిస్తోంది. ఇప్పటివరకు ఈ పథకం కింద పది వేల మంది లబ్ధిదారులున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. అర్హులైన వారందరికీ 18 ఏళ్ల వయసు వచ్చే వరకు వారికి ఈ పథకం వర్తిస్తుంది. గతేడాది ఆరు నెలలకు సరిపడా రూ.24 కోట్ల బడ్జెట్ మాత్రమే కేంద్రం నుంచి